# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 24 డిసెంబర్ 2025


# జిల్లాలో 5.05 శాతం తగ్గిన నేరాలు..!

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి డిసెంబర్ 23 నినాదం**

జిల్లాలో గత సంవత్సర కాలంలో జిల్లా పోలీస్ శాఖ నిర్వహించిన శాంతి భద్రతలు, నేర నియంత్రణ, ప్రజా భద్రత చర్యలు మరియు సాధించిన ప్రగతిని మంగళ వారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ వార్షిక ప్రెస్‌మీట్ ద్వారా వివరాలను వెల్లడించారు. గత సంవత్సరం జిల్లాలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించారు. పండుగలు, ఎన్నికలు, జాతరలు, భారీ సమావేశాల సమయంలో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడం జరిగింది. జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముఖ్యంగా హత్యలు, దోపిడీలు, చైన్ స్నాచింగ్, ఆన్‌లైన్ మోసాలు వంటి కేసుల్లో నేరస్తులను త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది.అదే విదంగా పెండింగ్ కేసుల పరిష్కారంలో కూడా గణనీయమైన పురోగతి సాధించాం.మహిళలు, బాలల రక్షణకు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది,ఇందుకోసం షీ టీమ్స్ ,AHTU, భరోసా సెంటర్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. మహిళలపై జరిగే నేరాల విషయంలో జీరో టాలరెన్స్ విధానం అమలు చేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్ అవగాహన కార్యక్రమాలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాం.అదే విదంగా జిల్లా పోలీస్ శాఖ ద్వారా సురక్షిత ప్రయాణం, పోలీస్ పాఠశాల వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడంలో విజయం సాధించాం.టెక్నాలజీని వినియోగిస్తూ స్మార్ట్ పోలీసింగ్ దిశగా అడుగులు వేయడం జరిగిందని ,CCTV నెట్‌వర్క్, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకున్నాం అన్నారు. జిల్లాలో శాంతిభద్రతలను అదుపులో ఉంచడం మరియు ప్రజలకు మెరుగైన భద్రత సేవలు అందించడంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అహర్నిశలు కష్టపడి చేసిన సేవలు ఉన్నాయి అని వారి నిబద్ధతకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.అదే విదంగా జిల్లా ప్రజలు పోలీసులకు అందిస్తున్న సహకారం అభినందనీయం అని భవిష్యత్తులో కూడా శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని అన్నారు.

నమోదైన నేరాలు: 2025లో జిల్లాలో 5,620 నేరాలు నమోదు కాగా, 2024లో నమోదైన 5,919 కేసులతో పోలిస్తే 229 కేసులు తగ్గాయని తెలిపారు. 2024తో పోలిస్తే 2025లో నమోదైన కేసులు 5.05 శాతం తగ్గాయి.

అత్యధిక నేరాలు: జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ – 770 కేసులు. అత్యల్ప నేరాలు: బుగ్గారం పోలీస్ స్టేషన్ – 135 కేసులు నమోదు కావడం జరిగింది.హత్యలు, అత్యాచారాలు, అపహరణలు వంటి తీవ్ర నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిందితులను త్వరితగతిన అరెస్ట్ చేయడం జరిగింది. 2025లో మొత్తం 29 హత్య కేసులు నమోదయ్యాయి. కుటుంబ కలహాలు , ఆస్తి వివాదాలు, కట్న హత్యలు, చిన్నచిన్న గొడవలు ప్రధాన కారణాలుగా ఉన్నాయని తెలిపారు.

ప్రాపర్టీ కేసులు(దొంగతనాలు): 2025లో 381 ప్రాపర్టీ కేసులు నమోదు కాగా, వాటిలో 187 కేసులు ఛేధించి రూ. ₹2,92,37,439/ విలువైన ఆస్తి రికవరీ




చేయడం జరిగింది. రికవరీ శాతం(69.85%).

SC/ST కేసులు:మొత్తం 104 కేసులు నమోదు కాగా, గత ఏడాదితో పోలిస్తే 5 కేసులు తగ్గాయి.

పీడీఎస్ రైస్ కేసులు:19 కేసులు నమోదు చేసి, 1,135.69 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఇసుక అక్రమ రవాణా:234 కేసులు, 410 నిందితులు, 260 వాహనాలు స్వాధీనం.

గేమింగ్ యాక్ట్:167 కేసులు నమోదు చేసి, ₹30,62,036/– నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్: మొత్తం 9,290 కేసులు నమోదు చేయగా, 14 మందికి జైలు శిక్షలు విధించబడ్డాయి.

రోడ్డు ప్రమాదాలు: 2024తో పోలిస్తే 2025లో ప్రమాదాల సంఖ్య పెరిగినప్పటికీ, మృతుల సంఖ్య తగ్గిందని తెలిపారు. ప్రమాదాలు నివారించేందుకు స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అధిక శబ్దం చేసే 130 మోడిఫైడ్ సైలెన్సర్లు తొలగించారు.

మాదక ద్రవ్యాల నియంత్రణ: 2025లో ఇప్పటివరకు 24.220 కిలోల గంజాయి స్వాధీనం చేసి, 86 కేసులు, 203 నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు.మాదకద్రవ్యాల నివారణే లక్ష్యంగా జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో 189 యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం జరిగింది. వీటితో పాటు పెయింటింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. యువతలో గంజాయి దుష్ప్రభావాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో జిల్లా స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో విజేతలకు ప్రథమ బహుమతి ₹15,000/–, ద్వితీయ బహుమతి ₹10,000/–, తృతీయ బహుమతి ₹5,000/– అందజేశాము.

రౌడీ షీట్స్: ప్రస్తుత సంవత్సరంలో తరచుగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై మొత్తం 76 హిస్టరీ షీట్లు ఓపెన్ చేయగా, అందులో హత్య కేసుల్లో పాల్గొన్న నేరస్తులపై 33 రౌడీ షీట్లు ఉన్నాయి.

పీడీ యాక్ట్: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా పరిధిలో 2025 సంవత్సరంలో 01 పీడీ యాక్టులు నమోదు చేయడం జరిగింది.

డయల్–100: డయల్–100 కాల్ ద్వారా జిల్లాలో ఏ ప్రాంతంనుండైనా నేర సమాచారం అందుకున్న 4 నిమిషాల వ్యవధిలో బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కరించడం జరుగుతుంది.మొత్తం 30,954 డయల్–100 కాల్స్ అందగా, వాటిలో 130 కేసులు FIR లు.నమోదు చేశారు

గల్ఫ్ ఛీటింగ్ కేసులు: గల్ఫ్ కు పంపిస్తానని మోసం చేసిన 44 కేసులు నమోదు చేసి 54 మందిని అరెస్ట్ చేయడం జరిగింది.

అక్రమ వడ్డీ: అధిక వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై 07 కేసులు నమోదు చేయడం జరిగింది.

ఆపరేషన్ స్మైల్ & ముస్కాన్–XI: 2025 సంవత్సరంలో జనవరి, జూలై నెలల్లో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్& ముస్కాన్–XI కార్యక్రమాలు నిర్వహించి, 76 మంది పిల్లలను రక్షించి, వారి కుటుంబాలకు అవగాహన కల్పించడం జరిగింది.

385 గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలు–2025: ఎన్నికల ప్రవర్తనా నియమావళి (MCC) అమలులో భాగంగా 21 కేసులు నమోదు చేసి 21 మంది నిందితుల నుంచి ₹2,07,643.50 విలువైన 318.76 లీటర్ల IMFL మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగింది.అదేవిధంగా 34 కేసులు నమోదు చేసి 34 మంది నిందితుల నుంచి ₹80,800/– విలువైన 199.5 లీటర్ల ID మద్యం (గుడుంబా)ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

సంచలనాత్మక కేసులు: కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిదిలో 5 సంవత్సరాల బాలిక హత్య కేసును 24 గంటల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేయడం ప్రజల ప్రశంసలు అందుకున్నట్లు తెలిపారు.ఆదేవిదంగా 25 చోరీ కేసుల్లో నిందితుడిని పట్టుకుని ₹25 లక్షల విలువైన బంగారం స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మరియు జగిత్యాల పట్టణంలో జరిగిన దకాయితీ కేసును ఛేదించి 8 మందిని అరెస్ట్, నిందితుడిపై పిడి ఆక్ట్ నమోదు చేశామని తెలిపారు.

సైబర్ నేరాలు: 2025లో 1,351 సైబర్ ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో ₹1.72 కోట్ల నగదు బాధితులకు తిరిగి అందించామని తెలిపారు. మొత్తం 1,079 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు.

CEIR ద్వారా మొబైల్ ఫోన్ల రికవరీ: 1,551 పోయిన మొబైల్ ఫోన్లు గుర్తించి, ₹3.10 కోట్ల విలువైన ఫోన్లు బాదితులకు అందించామని తెలిపారు.

లోక్ అదాలత్ & కోర్ట్ వెర్టికల్: సమాజంలో నేరాలకు పాల్పడిన ఎవరూ శిక్షల నుండి తప్పించుకోవద్దని,పోలీసు శాఖ, ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వ్యూహాత్మకంగా విచారణలు చేపట్టి, పటిష్టమైన న్యాయ నిరూపణ ద్వారా ఈ సంవత్సరం 100 కేసులలో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడం జరిగింది. ఐదు విడతల లోక్ అదాలత్‌ల ద్వారా 9,595 కేసులు పరిష్కరించామని తెలిపారు.

బందోబస్తు: VIP/VVIP పర్యటనలతో పాటు ధర్మపురి బ్రహ్మోత్సవాలు, పెంబట్ల మహాశివరాత్రి, పెద్దాపూర్ మల్లన్న, కొండగట్టు హనుమాన్ జయంతి, గణేష్ నవరాత్రులు, రంజాన్, మల్లన్నపేట జాతర వంటి అన్ని పండుగలు, జాతరల బందోబస్తు కార్యక్రమాలు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి.గణేష్ నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా జగిత్యాల జిల్లాలో 11 మంది ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ నిర్వహణ విధుల్లో జిల్లా పోలీసుల పర్యవేక్షణలో చురుకుగా భాగస్వాముల్ని చేశారు. హైదరాబాద్ తరువాత ట్రాన్స్‌జెండర్లను భాగస్వాముల్ని చేసిన రెండవ జిల్లాగా జగిత్యాల నిలిచింది.

సీపీఆర్ శిక్షణ – ఫస్ట్ రెస్పాండర్స్ & పోలీస్ సిబ్బందికి: రోడ్ సేఫ్టీ లో భాగంగా, అత్యవసర పరిస్థితుల్లో బాధితులను వెంటనే రక్షించేందుకు జిల్లా పోలీసులు రోడ్డు పక్కన ఉన్న దుకాణదారులు, హోటల్ కార్మికులు, పంక్చర్ షాప్ కార్మికులు, పెట్రోల్ బంక్ సిబ్బంది వంటి ఫస్ట్ రెస్పాండర్స్‌తో పాటు పోలీస్ సిబ్బందికి సీపీఆర్, ప్రథమ చికిత్స శిక్షణ అందించి, ఫస్ట్ ఎయిడ్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది.

సిసి కెమారాలు: 2025 సంవత్సరంలో జిల్లా కమాండ్ & కంట్రోల్ సెంటర్‌కు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జగిత్యాల పట్టణంతో పాటు జగిత్యాల టౌన్, రాయికల్, కోరుట్ల, మెట్పల్లి, ధర్మపురి పోలీస్ స్టేషన్లు మరియు కొండగట్టు ఆలయం పరిధిలో ఏర్పాటు చేసిన మొత్తం 383 ITMS కెమెరాలను అనుసంధానం చేశారు.ప్రజల సహకారంతో ఈ ఏడాది ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 672 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి జియో–ట్యాగింగ్ చేశారు.కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా కోరుట్ల పట్టణంలో 123, మెట్పల్లి పట్టణంలో 76 కొత్త సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

గ్రీవెన్స్ డే : ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించడానికి గ్రీవెన్స్ డే,శ్రీకారం చుట్టి ప్రజల వద్ద నుండి 720 ఫిర్యాదులు స్వీకరించి చట్ట ప్రకారం న్యాయం చేయడం జరిగింది.

కమ్యూనిటీ పోలీసింగ్: పోలీస్ కళ బృందం ద్వారా 28,500 మందికి అవగాహన కల్పించడం జరిగింది.

"మై ఆటో ఇస్ సేఫ్": పగలు, రాత్రి ప్రయాణాలు మరింత సురక్షితంగా ఉండేలా, ముఖ్యంగా మహిళలు, పిల్లలకు భద్రత కల్పించే లక్ష్యంతో జిల్లా పోలీసులు కోరుట్ల, మెట్పల్లి పట్టణాల్లోని 2,093 ఆటోల వివరాలు నమోదు చేసి ప్రతి ఆటోకు యూనిక్ నంబర్‌తో కూడిన క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశారు.

యాంటీ–ర్యాగింగ్ కార్యక్రమం: విద్యాసంస్థల్లో సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కళాశాలల విద్యార్థులకు యాంటీ– ర్యాగింగ్ చట్టాలు, విధానాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ర్యాగింగ్ నివారణపై విద్యార్థులను చైతన్యపరచడం జరిగింది.

జిల్లా పోలీస్ శాక ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 600 మంది పోలీసులు, యువకులు పాల్గొని రక్తదానం చేశారు.

2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, స్నేహపూర్వక పోలీసు విధానాన్ని అవలంబిస్తూ, జిల్లా పోలీస్ శాఖ బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో, పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజల రక్షణ కోసం అనుక్షణం పనిచేస్తామని తెలుపుతూ జిల్లా ప్రజలకు మా యొక్క నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ మీడియా సమావేశంలో అదనపు ఎస్పి శేషాద్రిని రెడ్డి ఐపీఎస్, డిఎస్పి లు వెంకటరమణ, వెంకటరమణ, రఘు చందర్, రాములు ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామాన్ని అభివృద్ధి పరుస్తాం

**ఆర్మూర్, డిసెంబర్ 23 (నినాదం) :**



నిజామాబాదు జిల్లా మోర్తాడ్ మండలం డోన్ పాల్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం లో సోమవారం రోజున గ్రామ ప్రత్యేక అధికారి, కార్యదర్శి స్థానిక నూతన సర్పంచ్ ముత్యాల బాజమ్మ రాములు, ఉప సర్పంచ్ కోరం సాయి ప్రసాద్, వార్డు సభ్యులచే అధికారులు పదవి ప్రమాణం చేయించారు. అనంతరం అధికారులు, గ్రామ ప్రజలు, నాయకులు, మహిళలు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు నూతన పాలకవర్గ సభ్యులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని, సర్పంచ్ ముత్యాలభాజమ్మ రాములు, ఉపసర్పంచ్ కోరం సాయిరాం, వాళ్లు సభ్యులు తెలిపారు తెలిపారు. అభివృద్ధిలో ప్రజలు సైతం సహకరించాలని కోరారు.



## దొనకల్ గ్రామ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేస్తాం

**సర్పంచ్ గడ్డం అనిల్, ఉప సర్పంచ్ వెల్లడి**

**అట్టహాసంగా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం**

**మోర్తాడ్, డిసెంబర్ 23 (నినాదం)**

నిజామాబాదు జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని దొనకల్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు గ్రామ ప్రత్యేక అధికారి ఏఈఓ రంజిత్, కార్యదర్శి స్వప్న లు దొనకల్ గ్రామ నూతన పాలకవర్గ సభ్యులచే పదవి ప్రమాణ స్వీకారం చేయించి, పదవి బాధ్యతలు స్వీకరింప చేశారు. సోమవారం రోజున బాధ్యతలను స్వీకరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గడ్డం అనిల్, ఉపసర్పంచ్ తీగల భూమారెడ్డి, నూతన జిపి వార్డు సభ్యులు ప్రమాణస్వీకార మహోత్సవం గావించిన అనంతరం, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు, రైతులు, జిపి సిబ్బంది నూతన పాలకవర్గ సభ్యులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ప్రత్యేక శుభాభివందనాలు తెలియజేశారు. తొలుత ధోనకల్ గ్రామ సర్పంచ్‌గా గడ్డం అనిల్, ఉపసర్పంచ్‌గా తీగల భూమారెడ్డి పదవీ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం వార్డు సభ్యులందరూ కూడా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం అనిల్ మాట్లాడుతూ.. గ్రామంలోని నెలకొన్న సమస్యల పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులందరినీ, అధికారులను కలుపుకొని ధోనకల్‌ను మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రత్యేక అధికారి రంజిత్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, నూతన కార్యవర్గం ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి స్వప్న మాట్లాడుతూ.. గ్రామ పరిశుభ్రత, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనలో పంచాయతీ యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రమాణస్వీకారం చేసిన నూతన కార్యవర్గానికి గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు

**రాజేంద్రనగర్ డిసెంబర్ 23 (నినాదం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ పరిధిలోని పలువురు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మంగళవారం భారత రాష్ట్ర సమితి పార్టీ మాజీ కౌన్సిలర్ నవీన్ కుమార్ మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో అల్కాపూర్ టౌన్షిప్ కు చెందిన ఐటీ నిపుణులు, అపార్ట్మెంట్స్ సంక్షేమ సంఘం ప్రతినిధులు వెంకట్ చెక్కిలం నాగరాజు లను భారత రాష్ట్ర సమితి సిద్దిపేట్ శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు



సమక్షంలో, టిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అన్ని వర్గాల వారు కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా ఐటీ రంగం వారు . రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రంగాల్లో విఫలమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రత్యక్షంగా పరోక్షంగా నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, యువత కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లకు సవాళ్లు?




- గ్రామపంచాయతీల్లో పేరుకు పోయిన సమస్యలు
- దాదాపు రెండేళ్ల తర్వాత కొలువు దీరిన పాలకవర్గాలు
- సర్పంచ్ల ప్రమాణ స్వీకారం పూర్తి
- 15వ ఆర్థిక సంఘం నిధులపైనే గంపెడాశలు
- హామీలు నెరవేర్చడంలో విఫలమయితే పరిస్థితి ఏంటి..?

**పాలేరు డిసెంబర్ 23 ( నినాదం)**

ఇటీవల మూడు విడతల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు సర్పంచులుగా,ఉప సర్పంచులుగా,వార్డు మెంబర్లు ఆయా గ్రామాల ప్రజల సమక్షంలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో సోమవారం ప్రమాణ స్వీకార కార్యక్రమాలను నిర్వహించారు.కాగా జిల్లా వ్యాప్తంగా జిల్లాలోని ఆయా గ్రామాల్లో నూతన సర్పంచులు వార్డు సభ్యులకు సమస్యలు ఘనంగా,స్వాగతం,పలుకుతున్నాయి. నువ్వా నేనా అంటూ బరిలోదిగిన సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఖర్చులకు మించి లక్షల రూపాయలు,మద్యం,భోజనం వంటి వాటికీ ఖర్చులు చేశారు.పదవి దక్కిన నూతన సర్పంచులకు పెట్టిన ఖర్చు రికవరీ పరిస్థితి దేవుడు ఎరుగు రెండేళ్లు గా అభివృద్ధికి నోచుకోని గ్రామాలు పలు సమస్యలతో సవాలు విసురుతున్నాయి.మెజారిటీ గ్రామ పంచాయతీల్లో సిసి రోడ్లు, మురికి కాలువలు వంటి అభివృద్ధి పనుల కోసం గ్రామ ప్రజలు ఎదురు చూస్తున్నారు.మరొక వైపు గ్రామ పంచాయతీ పరిధిలో వీధి దీపాల బిల్లులు, గతంలో పని చేసిన ఆగిపోయిన అభివృద్ధి పనులకు సంబందించిన పెండింగ్ బిల్లులు,డంపింగ్ యార్డల,పల్లె ప్రకృతి వనాల నిర్వహణ,మంచి నీటి సమస్య,ఇతర సమస్యలు నూతన పాలక వర్గాలకు పెనుభారంగా మారడంతో ఎలా ప్రగతి పథంలో తీసుకెళ్లాయనేది ఇప్పుడు సర్వత్ర ఆసక్తి నెలకొంది. దాదాపు రెండేళ్ల తర్వాత గ్రామపంచాయతీ పాలకవర్గాలు కొలువు తీరబోతున్నాయి.2019లో పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు.ఆయా పాలకవర్గల పదవికాలం 2024 జనవరిలో ముగిసింది అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రత్యేక అధికారుల పాలసలో కొనసాగుతూ వచ్చాయి.పాలకవర్గాలు లేకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నుంచి పంచాయతీలకు రావాల్సిన నిధులు పెండింగ్లో ఉన్నాయి.దీనికి తోడు పాలక వర్గాలు లేకపోవడం మేజర్ గ్రామ పంచాయతీ లలో రావాల్సిన ఆదాయం రాకపోవడం తో గ్రామ అభివృద్ధి పనులకు సంబందించి చిన్న చిన్న అవసరాలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉందని గతంలో పంచాయతీ కార్యదర్శులు బహిరంగానే చెప్పిన సంగతి అందరికి తెలిసిందే.చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన ట్రాక్టర్కు సంబందించి మర మ్మతులు,డీజిల్ వంటి వాటికి నిధులు లేక ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే.

**15వ ఆర్థిక సంఘం నిధులపైనే గంపెడాశలు..**

గత రెండేళ్లు గా పాలక వర్గం లేకపోవడం ప్రత్యేక అధికారుల పాలనలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి.పెండింగ్ బిల్లులు,గ్రామాల్లో నెలకొన్న సమస్యలకు పరిష్కారం కావాలంటే 15 వ ఆర్థిక సంఘం నిధుల పైనే గంపేడు ఆశలను నూతన పాలక వర్గం పెట్టుకుంది.ఆ నిధులు మంజూరు అయితేనే గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెట్టె అవకాశాలు ఉండగా నిధుల మంజూరు ఆలస్యం అయితే గ్రామ ప్రజల నుండి ఒత్తిడి తప్పే పరిస్థితి ఉంటాయని సమ స్యలన్నిటిని ఎదుర్కొని ఎలా ముందుకు పాలకవర్గాలు ఉంటాయనేది ఇప్పుడు సర్వత్ర చర్చంచానీయంగా మారింది.

**హామీలు నెరవేర్చడంలో విఫలమయితే " పరిస్థితి ఏంటి...?**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ప్రత్యర్థి హామీలను మించి హామీలు ఇచ్చి ఎన్నికల్లో ఫోటీ చేశారు.ఉహించిన దానికంటే ఖర్చులు తడిసి మోపెడు కావడం ఒక పక్క అయితే అరచేతిలో ప్రపంచంకావడం ఇచ్చిన ప్రతి హామీని ప్రజలు గుర్తుకు పెట్టుకుని మరి ప్రశ్నించేత్వత్వం రావడం ఇచ్చిన హామీలను నెరవేర్చక పోతే తమ పరిస్థితి ఏంటోనన్న ఆలోచన నూతన సర్పంచులకు మొదలైంది ఆలోచన.

# సింగరేణికి బలం కార్మికులే..

- కార్మికుల భద్రత, సంక్షేమం, నైపుణ్యాభివృద్ధే ప్రాధాన్య అంశాలు
- మార్పులను అందిపుచ్చుకొని ముందుకుసాగితే సుస్థిర భవిష్యత్
- సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఇన్చార్జి సీఎండీ డి.కృష్ణ భాస్కర్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబరు 23(నినాదం)**

సింగరేణి సంస్థ బలం కేవలం ఉత్పత్తిలో కాదని.. తరతరాల శ్రమ, క్రమశిక్షణ, పరస్పర నమ్మకంతో పనిచేస్తున్న కార్మికులేనని ఇన్చార్జి సీఎండీ డి.కృష్ణ భాస్కర్ అన్నారు. 137 సంవత్సరాలుగా ఈ సంస్థ దృఢంగా నిలబడటం వెనక వీరి కృషి ఉందని పేర్కొన్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికుల భద్రత, సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి ప్రధాన ప్రాధాన్యాలని స్పష్టం చేశారు. ఇప్పటికే అమలులో ఉన్న పథకాలను మరింత మెరుగుపరచడం, పని పరిస్థితులను మరింత సురక్షితంగా చేయడమే లక్ష్యమన్నారు. ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ ఏడాది ఎన్నో వాతావరణ ప్రతికూలతలు, సాంకేతిక సవాళ్లు, మార్కెట్ మార్పులు ఉన్నప్పటికీ భద్రత ప్రమాణాలను పాటిస్తూ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ముందుకు సాగినట్లు గుర్తుచేశారు. ఈ ప్రయత్నంలో ప్రతీ గని కార్మికుడు, సూపర్ వైజర్, అధికారి చూపిన బాధ్యతలను ఆయన ప్రశంసించారు. రానున్న సింగరేణి భవిష్యత్పై అందరం ప్రశ్నించుకోవాలని, వాటికి సమాధానాలు వెతుక్కోవాల్సిన బాధ్యత మనదే అన్నారు. ఈ దిశలోనే ఉత్పత్తి సామర్థ్యం, సంస్థ స్థిరత్వం, భవిష్యత్తు అవకాశాల కోసం మన అనుభవం, సామర్థ్యంతో రాణించే



ఇతర రంగాలపైనా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో, కీలక ఖనిజాలు, అనుబంధ రంగాల్లో అవకాశాలు ఉన్నాయా అనే అంశాన్ని మనం పరిశీలించడం ప్రారంభించామన్నారు. ఇవి ఇంకా ఆలోచన దశలోనే ఉన్నప్పటికీ, భవిష్యత్తును నిర్లక్ష్యం చేయకుండా ముందే సిద్ధమవ్వాలన్న భావనతోనే ప్రయత్నాలు సాగిస్తున్నామని వివరించారు. అలాగే ఇంధన రంగంలో జరుగుతున్న మార్పులను గమనిస్తూ, పునరుత్పాదక శక్తి వంటి రంగాల్లో



సింగరేణి ఏ పాత్ర పోషించగలదో అన్న దానిపై కూడా ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. సామాజిక బాధ్యతలో భాగంగా, పరిసర ప్రాంతాల అభివృద్ధి, విద్య, ఉపాధి అవకాశాల విషయంలో సింగరేణి తన వంతు పాత్రను కొనసాగిస్తోందని వివరించారు. సింగరేణి లో మహిళా శక్తి పెరుగుతున్న తీరు, గనుల్లో, ఆపరేషన్లలో, రక్షణ బృందాల్లో మహిళల భాగస్వామ్యం సింగరేణి పరిణతికి గొప్ప సూచికగా అభివర్ణించారు. రెస్క్యూ జట్లు, గనుల నిర్వహణకు జాతీయ స్థాయిలో వచ్చిన గుర్తింపులతో స్ఫూర్తి పొందుతూ మన పనితీరును మరింతగా మెరుగు పరచుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. సరైన వేగంతో, సరైన దిశలో, పరస్పర విశ్వాసంతో ముందుకు సాగితే సింగరేణి తన సుస్థిరతను కాపాడుకుంటూ మారుతున్న కాలానికి తగినట్టుగా మారగలదన్న నమ్మకం ఉందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ పరిగెన్, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాస పాఠశాలలో ఫుడ్ ఫెస్టివ్




**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 23 (నినాదం)**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అభ్యాస పాఠశాలల మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రుద్రూర్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల నుండి డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ క్వాలిటీ అష్యూరేన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రశాంతి మీద హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చక్కని ఆహారాన్ని తయారు చేశారని, మైదా, చక్కెర లేని ఆహార పదార్థాలను తయారు చేయడం చాలా ఆరోగ్యకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యాస పాఠశాల కరస్పాండెంట్ చేన్న



అన్నపూర్ణ , శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మాధవి, తదితర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, తెలంగాణ
24 డిసెంబర్ 2025

# హత్య కేసులో 9 మంది నిందితులకు జీవిత ఖైదు

### సంచలన తీర్పునిచ్చిన భూపాలపల్లి కోర్టు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండలం గంగారం గ్రామంలో భూమి తగాదాల నేపథ్యంలో జరిగిన హత్య కేసులో 9 మంది నిందితులకు జీవితఖైదు శిక్ష విధిస్తూ ప్రిన్సిపాల్ జిల్లా, సెషన్స్ న్యాయస్థానం, భూపాలపల్లి న్యాయమూర్తి సిహెచ్. రమేష్ బాబు సంచలన తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితులుగా రుజువైన లౌడియా మహంకాళి నాయక్, లౌడియా భాస్కర్ నాయక్, లౌడియా సర్దార్ నాయక్, లౌడియా బాపు నాయక్, కౌసల్య, లౌడియా సారయ్య నాయక్, బాబు నాయక్, లౌడియా సమ్మయ్య, అజ్మీర రాజ్ కుమార్‌లకు జీవిత ఖైదు విధించారు.కొంతకాలంగా భూమి తగాదాల విషయమై ఇరు వర్గాల మధ్య తరచూ గొడవలు జరుగుతుండగా, 2021 జూన్ 19న ఉదయం 11 గంటల సమయంలో మాంజా నాయక్ తన కుమారులతో పత్తి చేనులో పనులు చేసుకుంటున్న సమయంలో పై నిందితులు గొడ్డళ్లు, కర్రలు పట్టుకుని కారం చల్లుతూ మాంజా నాయక్ అతని ఇద్దరు కుమారులు సారయ్య నాయక్, భాస్కర్ నాయక్‌లపై దాడి చేశారు. ఈ దాడిలో మాంజా నాయక్ అతని ఇద్దరు కుమారులు అక్కడికక్కడే మ ృతి చెందగా, మరో కుమారుడు తీవ్ర గాయాలతో ప్రాణాలతో బయటపడ్డాడు.ఈ హత్య కేసును పోలీసులు శాస్త్రీయంగా దర్యాప్తు చేసి పక్కా ఆధారాలతో కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం. శ్రీనివాస్ సమర్థవంతంగా వాదనలు వినిపించడంతో, కోర్టు 9 మంది నిందితులను దోషులుగా నిర్ధారించి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ. 31వేల జరిమానా విధించింది. ఈ కేసు దర్యాప్తులో అప్పటి డీఎస్పీ బోనాల కిషన్ పర్యవేక్షణలో ఎస్ఐ సాంబమూర్తి, సీడీఓ కె. రమేష్, లైజనింగ్ ఆఫీసర్ జి. వెంకన్నలు కీలకంగా పనిచేశారు. వారి సమర్థవంతమైన సేవలను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అభినందించారు. ఈ తీర్పుతో నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు తప్పవని, చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరని పోలీసులు స్పష్టం చేశారు.

# టెట్ పరీక్ష వాయిదా వేయాలి...

### డీటీఎఫ్ జిల్లా కమిటీ నాయకుల డిమాండ్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3 నుండి నిర్వహించనున్న టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ను తాత్కాలికంగా వాయిదా వేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి, లింగారెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నికల విధుల్లో పూర్తిగా నిమగ్నమయ్యారని, కొందరు ఉపాధ్యాయులు మూడు దశల ఎన్నికల విధులను కూడా నిర్వర్తించారని తెలిపారు. ఈ ఎన్నికల విధుల కారణంగా టెట్ పరీక్షకు సరైన రీతిలో సన్నద్ధమయ్యే అవకాశం ఉపాధ్యాయులకు దక్కలేదని వారు పేర్కొన్నారు. అయినా జనవరి 3 నుండి టెట్ నిర్వహించనున్నట్లు నోటిఫికేషన్ విడుదల కావడం ఉపాధ్యాయ వర్గాన్ని ఆందోళనకు గురిచేసిందన్నారు. ఎన్నికల విధులు ముగిసిన వెంటనే పరీక్ష నిర్వహించడం అన్యాయమని, ఉపాధ్యాయులపై అదనపు మానసిక ఒత్తిడి కలిగిస్తుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పరిస్థితులను ద ృష్టిలో ఉంచుకొని టెట్ పరీక్షను కొన్ని రోజుల పాటు వాయిదా వేసి, ఉపాధ్యాయులకు సముచితంగా సిద్ధమయ్యే అవకాశం కల్పించాలని డీటీఎఫ్ జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పాఠశాల విద్యాశాఖ అధికారులను కోరారు.

# రంగపురంలో పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ



**నల్లబెల్లి, డిసెంబర్ 23(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని రంగపురం గ్రామంలో మంగళవారం సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు పశువులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని రైతులు పెంచుకుంటున్న వివిధ రకాల పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తుగా నట్టల నివారణ మందులు వినియోగించాలని సూచించారు. పశువుల ఆరోగ్యం కాపాడితే రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి కరుణాకర్‌తో పాటు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్




**దోర్నకల్/మరిపెడ డిసెంబర్ 23(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం లక్ష్మ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ కర? నాయక్ ఎస్సై వీరభద్రరావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.వారితోపాటుగా ఉప సర్పంచ్ భాగ్య పాపులాల్,వీరన్న, శ్రీను,ఉమేష్,వీరన్న,తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి అధికారులను కలిసిన హరిజనాపురం సర్పంచ్ రామకృష్ణ



**చింతపల్లి, డిసెంబర్ 23 (నినాదం):** మండలంలోని హరిజనాపురం గ్రామ సర్పంచిగా ఎన్నికైన తంగేళ్లపల్లి రామక ృష్ణ మంగళవారం మండలం కేంద్రంలోని మండల స్థాయి అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. అయితే ఆయనతోపాటు వార్డు సభ్యులు కూడా కలవడం విశేషం. మండల కేంద్రంలోని ఎంపీ ఓ. ఎన్. ఇందుజా, తాసిల్దార్ పందల విజయలక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ ఎండి . అర్షద్ లను సర్పంచ్ రామకృష్ణ తన వార్డ్ సభ్యులతో కలిసి శాలువాలతో సత్కరించి పుష్ప గుచ్చాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కంబాలపల్లి లక్ష్మయ్య, సభ్యులు జిల్లా అబ్బయ్య, ఆది వల్ల లక్ష్మయ్య, తగరం సత్యనారాయణ, తంగేళ్ల మల్లేష్, బొంగరాల కృష్ణయ్య, కొంగల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలోని ప్రైవేట్ కార్మికుల కష్టంపైనే సంస్థ బ్రతుకుతుంది

### కే ఓ సి- 3 పైనే ఇల్లందు భవిష్యత్
### సంస్కరణలు చేయకపోతే సింగరేణి మనుగడ ప్రశ్నార్థకమే
### జీఎం కృష్ణయ్య






**ఇల్లందు డిసెంబర్ 23 నినాదం:** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగస్తులు అధికారులు అందరూ ఈ సంస్థలో పనిచేస్తున్న ప్రైవేట్ కార్మికుల కష్టార్జితం చెమట చుక్కలపైనే బ్రతుకుతున్నారని, వారి కష్టాన్ని వెలకట్టలేమని సింగరేణి డే సందర్భంగా ఇల్లందు జీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మంగళవారం జీఎం కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించినటువంటి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు యూనియన్ నాయకులు మాట్లాడుతూ, సంస్కరణలు ద ృష్ట్యా సమస్త ఖర్చులు తగ్గించుకోవడంతోపాటు కార్మికుల సంఖ్యను కుదిస్తూ ప్రైవేటు కార్మికుల పై ఆధారపడుతూ యంత్ర పరికరాలను వినియోగిస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఈ క్రమంలోనే 20 వేల వేతనానికి పనిచేస్తున్న ప్రత్యక్ష పరోక్ష ప్రైవేట్ కార్మికుల కష్టార్జితం తోనే సంస్థ ముందుకు సాగుతుందన్నారు. పర్మినెంట్ కార్మికులు లక్షల్లో వేతనాలు తీసుకుంటూ యూనియన్ నాయకులు సహకారంతో పైరవీలు చేసుకుంటూ పనుల విషయంలో అధికారులపై ఒత్తిడి చేస్తూ ఉంటున్నారే తప్ప సంస్థ అభివ ృద్ధికి పాటుపడిన సందరాలు తక్కువ అన్నారు. ప్రైవేట్ కార్మికులు పర్మినెంట్ కార్మికుల కంటే ఎక్కువ గంటలు పని చేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. పర్మినెంట్ కార్మికుల్లో ఇది మన సంస్థ అనే భావన కలగకుంటే సంస్థ మనగాడ ప్రశ్నార్థకంగా మారక తప్పదు అన్నారు. తక్కువ ధరకే ఇతర ప్రాంతాల నుంచి బొగ్గు లభిస్తుండడంతో సింగరేణి బొగ్గు కొనుగోలు చేసేందుకు వ్యాపారస్తులు ముందుకు రావడం లేదన్నారు.దీన్ని ద ృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారులు బొగ్గు ఉత్పత్తి కాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నారు అన్నారు. అందులో భాగంగానే సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు తోపాటు ఇతర ఖనిజ సంపాదను వెలికి తీసేందుకు టెండర్లు దక్కించుకోవడం వంటి చేస్తునారన్నారు. సింగరేణిలో ఉత్పత్తి అవుతున్న బొగ్గు నాణ్యత లేకపోవడం తో వ్యాపారస్తులు కొనుగోలుకు ముందుకు రావడం లేదన్నారు. తప్పని పరిస్థితిలో ధరలను తగ్గించి అమ్మవలసిన పరిస్థితి నెలకొంది అన్నారు. ప్రస్తుతం లాభాల్లో ఉన్న సంస్థ భవిష్యత్తులో ఉండకపోవచ్చు ఏమోనని అభిప్రాయం వ్యక్తం చేశారు.

**కే ఓ సి -3 పైనే ఇల్లందు భవిష్యత్తు : జీఎం కృష్ణయ్య**
ఇల్లందు ఏరియా పరిధిలోని టేకులపల్లి మండలం లో కె ఓ సి-2 భవిష్యత్ కాలం మూడున్నర సంవత్సరాలు ఉందని, ఇల్లందు ఏరియా కొనసాగాలంటే కె ఓ సి -3 కి అనుమతి లభించాల్సి ఉందన్నారు. దాదాపుగా కె ఓ సి -3 సింగరేణి కె దక్కే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక జెకె -5 ఎక్స్టెన్షన్ పేరిట ప్రారంభం కానున్న పూసపల్లి ఓసి కి ఫారెస్ట్ అనుమతులు రావాల్సి ఉందని ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసి ఫైల్ ఢిల్లీకి పంపించినట్లు తెలిపారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనులన్నీ పూర్తి చేసుకుంటూ వస్తున్నామని అనుమతులు రాగానే పూసపల్లి ఓసి ప్రారంభమవుతుందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి సింగరేణి కోల్ మైన్స్ దక్కించుకునేందుకు టెండర్లు దాఖలు చేసేవారని నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఉత్పత్తి ధర పెరగడంతో ఎవరు ముందుకు రావడంలేదని దీంతో తెలంగాణ ప్రాంతానికి చెందిన వ్యక్తులే తక్కువ ధరకు టెండర్ దాఖలు చేస్తున్నారన్నారు. ఏది ఏమైనా సింగరేణి భవిష్యత్తు బొగ్గు నాణ్యత ఉత్పత్తి చేసే ధరలపై ఆధారపడి ఉందన్నారు. నిన్ను ద ృష్టిలో పెట్టుకొని దుబార ఖర్చులను తగ్గించేందుకు సింగరేణిలో మరోసారి సంస్కరణలు తెరపైకి వచ్చాయని దీన్ని కార్మికులు స్వాగతించాల్సిన అవసరం ఉందన్నారు. మన సంస్థ మనుగడకు మనమే క ృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమానికి ముందు సింగరేణి జెండాను ఆవిష్కరించి బొగ్గు గనుల ఏర్పాటుకు ఆద్యుడైన విలియం కింగ్ కి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్మికులకు ఉద్యోగస్తులకు సింగరేణి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం ఉత్తమంగా ఎన్నికైన కార్మికులు అధికారులను శాలువాలతో అధికారులు సత్కరించారు. ఇదిలా ఉండగా సింగరేణి సందర్భంగా నిర్వహించినటువంటి కల్చరల్ ప్రోగ్రామ్స్ వీక్షకులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు చేసినటువంటి సాంప్రదాయ న ృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం రామస్వామి, డి వై జి ఎం(పీఎం) తుకారం,సి ఎం ఓ ఏ శివకుమార్, ఐ ఎన్ టి సి డివిజన్ ఉపాధ్యక్షుడు జే వెంకటేశ్వర్లు, కార్మికులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో ఘనంగా సింగరేణి దినోత్సవ వేడుకలు






**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్23(నినాదం):** కొత్తగూడెం ఏరియా నందు సింగరేణి దినోత్సవ వేడుకలు మంగళవారం ఉదయం 9.30 గంటలకు కొత్తగూడెం ఏరియా 3 ఇంక్లైన్ నందు గల జి.ఎం కార్యాలయం నందు నిర్వహించిన సింగరేణి దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సింగరేణి పతాక ఆవిష్కరణ చేశారు. ముందుగా జిఎం జ్యోతి ప్రజ్వలన, కేక్ కట్ చేసి ఉద్యోగులందరికీ సింగరేణి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సింగరేణి దినోత్సవ వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉన్నదని, సింగరేణి సంస్థ నూతన టెక్నాలజీతో ముందుకు కొనసాగుతూ, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను, సాధించడం జరుగుతుందన్నారు. ఇందుకు సహకరిస్తున్న అధికారులను, కార్మికులను, యూనియన్ నాయకులను, కాంట్రాక్ట్ కార్మికులను వారు అభినందించారు. 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో ఎన్నో మైలురాళ్ళు సాధించడం జరిగింది. అదే విధంగా ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని ఈ రోజు మన రాష్ట్రములో అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థగా, అంతే కాకుండా ఇతర ప్రభుత్వరంగ సంస్థలకు మార్గదర్శకంగా ఉండడం చాలా సంతోషకరం అని అన్నారు. ఈ సంస్థలో పని చేస్తున్న మనమందరము ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. కనుక సింగరేణి ఆవిరావే దినోత్సవం ఏంతో వైభవంగా జరుపుకోవడం మన కర్తవ్యంగా గుర్తించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరములో కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణ తో సాధించడంలో భాగస్థులైన ఉద్యోగులను, సూపర్వైసర్లను, యూనియన్లను మరియు అదికారులను అభినందించినారు. ఇదే సూర్తి ని కొనసాగిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన మూడు నెలలు కూడా నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని ఉద్బోధించినారు. అనంతరం ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి లక్ష్యాలను సాధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, అధికారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంస్క ృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం. షాలేం రాజుతో పాటు కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్ జి మధురవాణి, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ గారు, సి.ఎం.ఓ.ఏ. కొత్తగూడెం ఏరియా ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహారావు, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం ఎం. వెంకటేశ్వర్లు, ఎ.జి.ఎం. (పర్సనల్) జి. వి. మోహన్ రావు, ఏజెంట్ పద్మావతి ఖని రామ్ భరోస్ మహతో, సేవ సెక్రెటరీ వై అనిత, అన్ని విభాగాల అధిపతులు, అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు, ఇతర సేవా సభ్యులు మరియు జిఎం.కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




### సైబర్ క్రైమ్ ఏసిపి
### సిహెచ్.ఆర్.వి ఫణీందర్

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 23 :(నినాదం):** దేశంలో సైబర్ క్రైమ్‌లు రోజు రోజు కూ విపరీతంగా పెరుగుతున్న నేప థ్యంలో ప్రజలంతా సైబర్ నేరాల ప ట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవ సరం ఎంతో ఉందని సైబర్ క్రై మ్ ఏసిపి సిహెచ్. ఆర్.వి ఫణీందర్ అ న్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టీయూ డబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ కమి టీ ఆధ్వర్యంలో మంగళవారం ని ర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్ర మంలో ఆయన పాల్గొని సైబర్ నే రాలపై విస్త ృతంగా అవగాహన క ల్పించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. ఇంటర్నెట్, కం ప్యూటర్లు, మొబైల్ ఫోన్ల ద్వారానే ఎక్కువగా సైబర్ నేరాలు జరుగు తున్నాయని తెలిపారు.ఆన్‌లైన్ లావాదేవీలు, సోషల్ మీడియా వినియోగం పెరిగిన నేపథ్యంలో నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో ప్రజలను మోసగిస్తున్నారని అన్నా రు. ఆన్లైన్లో కష్టపడకుండా డబ్బులు రావాలి, తక్కువ టైంలో ధనవం తులం కావాలి అని ఆశపడేవారు సైబర్ క్రైమ్ కు గురవుతారన్నారు. శ్రమలేని డబ్బు సంపాదన ఫ్రాడే నన్నారు. ఆన్లైన్లో అప్లికేషన్ ఫిల్ చేయడం, తెలియని మ్యాట్రిమోనీకి ఫోటోలుతో సహా పూర్తి వివరాలు ఇవ్వడం ద్వారా కూడా సైబర్ క్రై మ్ జరిగే అవకాశాలు ఉన్నాయ న్నారు.గతంలో ఆధార్ కార్డుతో తీసుకున్న నీ సిమ్ కార్డు పై వేరే వాళ్లు వాడి నేరం చేశారని ఆకేసు మీ మీద పడిందని భయపెట్టి ఒంటరిగా మాట్లాడాలని, డబ్బులు ఇస్తే క్రైమ్ జరగకుండా చూస్తానని చేసేవి సైబర్ క్రైమ్ లే అన్నారు. ఇలా చదువుకున్న వారు, ఉద్యోగు లు, వ్యాపారులు కూడా సైబర్ మో సాలకు గురవుతున్న పరిస్థితి ఆం దోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఫేక్ లింకులు, ఫిషింగ్ మెసేజ్‌లు, లాటరీలు, ఉద్యోగాలు, బహుమ తుల పేరిట ఆశ చూపిస్తూ నేరగా ళ్లు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలను దొంగిలిస్తున్నారని ఏ సిపి వివరించారు. అనుమానాస్ప ద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని, తెలియని యా ప్లను డౌన్‌లోడ్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ము ఖ్యంగా ఓటిపి, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ అకౌంట్ వివరాలు ఎవరికీ చెప్ప కూడదని, తాము బ్యాంక్, పోలీస్ ల ప్రభుత్వ అధికారులమని చెప్పి ఫోన్ చేసే వ్యక్తులను నమ్మవద్దని హెచ్చరించారు. వ్యక్తిగత గోప్య తను కాపాడుకోవడమే సైబర్ నేరాల నుంచి రక్షణ పొందడానికి ప్రధాన ఆయుధమని తెలిపారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయా లని, అలాగే సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేసే అవ కాశం ఉందని వివరించారు. ఫిర్యా దు చేయడంలో ఆలస్యం జరిగితే డబ్బు లేదా డేటాను తిరిగి పొం దడం కష్టమవుతుందని చెప్పారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోలీస్ శాఖ తరపున పలు కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని, మీడియా కూడా ఈ విషయంలో కీలక పాత్ర పోషించాలని ఏసిపి కోరారు. సైబర్ నేరాలపై సరైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయ డం ద్వారా అనేక మోసాలను నివా రించవచ్చని అన్నారు. రాష్ట్రంలో ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ వ్యక్తు లను ఏర్పాటు చేశామని, 7 లక్షల లోపు సైబర్ క్రైమ్ అయితే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, ఏడు లక్షలు దాటి సైబర్ క్రైమ్ జరి గితే సైబర్ స్టేషన్లో ఫిర్యాదు చేయా లని తెలిపారు. ఫేక్ కాల్స్ వస్తే భయపడకుండా, అనవసర కాల్స్‌కి స్పందించకుండా ఒక్క నిమిషం ఆగి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఏసిపి ఫణిధర్ సూచించారు.

## ముత్యాలమ్మ తల్లి ఆలయంలో సర్పంచ్ చెన్నమ్మ ప్రత్యేకపూజలు



**చింతపల్లి, డిసెంబర్ 23 (నినాదం):** మండలంలోని కురుమేడు గ్రామ సర్పంచిగా ఎన్నికైన కురుమేటి చెన్నమ్మ గ్రామంలోని శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, కురుమేటి లాలయ్య లు సర్పంచ్ వెంట పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ చెన్నమ్మ మాట్లాడుతూ తన గెలుపుకు ఎంతో క ృషిచేసిన ఎంపీటీసీ శ్వేత శ్రీశైలం గౌడ్, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలకు క ృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివ ృద్ధి కోసం క ృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# విద్యుత్ షార్ట్ టెండర్‌లో గోల్‌మాల్

### మూడు పనులు రీ కాల్



**మిర్యాలగూడ డిసెంబర్ 23( నినాదం):** మిర్యాలగూడ డివిజన్లోని 13 మండలాలలో విద్యుత్ శాఖ అందించే మెటీరియల్ తో చేపట్టే అత్యవసర పనుల కింద పిలిచిన షార్ట్ టెండర్ మంగళవారం ముగిసింది. మంగళవారం సాయంత్రం టెండర్ ఓపెన్ చేసి నిబంధనలకు అనుగుణంగా పనులు కేటాయించారు. ఈ 17న సుమారు 60 లక్షల 11 పనులకు టెండర్ ఆహ్వానించగా మిర్యాలగూడ నల్గొండకు చెందిన విద్యుత్ కాంట్రాక్టర్లు 49 మంది టెండర్ దాఖలు చేశారు. ఒక్కొక్క టెండర్కు 525 రూపాయలు చొప్పున డీడీలను స్వీకరించారు. 2025-2026 సంవత్సరానికి గాను ఈ పనులు చేపట్టాల్సింది. ఈ పనులకు 20 నుంచి 30 నెంబర్లు ఆధారంగా టెండర్లు పిలిచారు. ఇందులో సుమారు 41 లక్షలు 8 పనులకు 6 నుంచి 10% లేస్ కు వేశారు. దీంతో అత్యధికంగా లెస్కు వేసిన కాంట్రాక్టర్కు పనులు అప్పజెప్పనున్నారు. కాగా 21, 26, 30 నెంబర్ల పనులలో 21, 30 నెంబర్ పనులకు జిల్లా ఉన్నతాధికారి బంధువుకు వచ్చేలా చేశారని కాంట్రాక్టర్లు ఆరోపించడంతో ఆ పనులను నిలిపివేశారు. అదేవిధంగా 26 నెంబర్ గల పనులకు ఎవరు లెస్ వేయకపోవడంతో ఆ పనిని కూడా నిలిపివేశారు. సుమారు 16 లక్షలతో చేపట్టే ఈ మూడు పనులకు అత్యవసరంగా రీకాల్ చేయనున్నట్లు ట్రాన్స్కో డిఇ శ్రీనివాస్ చారి తెలిపారు. కాగా పనులు ఖరారు చేసే సమయంలో లోకల్, నాన్ లోకల్ వివాదం తలెత్తింది. అధికారుల బంధువులకు పని దొరికేలా అధికారులు సహకరించారని కాంట్రాక్టర్లు అధికారులతో వాగ్విద్వాదానికి దిగారు. దీంతో డి ఈ కార్యాలయంలో కొత్త సేపు గందరగోళం నెలకొంది. ఈ కార్యక్రమంలో టెక్నికల్ కమర్షియల్ ఏఈ వినోద్ కుమార్ టెక్నికల్ సబ్ ఇంజనీర్ వీరభద్రరావు సబ్ ఇంజనీర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పద్మశాలి సంఘం ఆర్థిక సహాయం



**మిర్యాలగూడ డిసెంబర్ 23 (నినాదం):** మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ కు చెందిన ఎర్రమాద మట్టయ్య (55) అనారోగ్యంతో మరణించారు. టైలర్ వ ృత్తిని జీవనాధారంగా కొనసాగించారు. విషయం తెలిసిన వెంటనే మాజీ కౌన్సిలర్ పట్టణ పద్మశాలి సంఘం స్టీరింగ్ కమిటీ కన్వీనర్ బావండ్ల పాండు ఆధ్వర్యంలో మ ృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్ల రాంబాబు, బొల్లా లక్ష్మీనారాయణ, రావిరాల నాగేందర్, చిట్యాల సత్యనారాయణ, దువ్వా చంద్రశేఖర్, గోడితాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన కుటుంబానికి ఆర్థికసాయం



**కోదాడ/అనంతగిరి (నినాదం):** బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ మరోసారి తన మానవత్వం చాటుకున్నారు... అనంతగిరి మండల కేంద్రానికి చెందిన గుంజ లక్ష్మి అగ్ని ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న అంజి యాదవ్ మంగళవారం లక్ష్మిని పరామర్శించి వైద్య సహాయం నిమిత్తం 10 వేల రూపాయల నగదును అందజేశారు. అధైర్య పడవద్దని అన్ని విధాల అండగా ఉంటామని లక్ష్మికి అంజి యాదవ్ హామీ ఇచ్చారు... ప్రభుత్వం స్పందించి లక్ష్మి కుటుంబానికి పూర్తిస్థాయిలో సహాయం అందించాలని కోరారు... గతంలో కూడా అంజి యాదవ్ నియోజకవర్గ వ్యాప్తంగా అనేక పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాలను అందించి బాసటగా నిలబడ్డారు... పేద కుటుంబాలపై అంజి యాదవ్ చూపిస్తున్న ఆదరణకు ప్రజలు అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మౌలిక శ్రీకాంత్ కత్తి మాల వెంకన్న గ్రామస్తులు లింగయ్య ఉన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, తెలంగాణ

24 డిసెంబర్ 2025


## మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జీవనశైలిని మార్చుకోవాలి

### న్యూరో ఫిజీషియన్ సూరిశెట్టి భరత్ కుమార్



**మిర్యాలగూడ, డిసెంబర్ 23. (నినాదం):** ఆరోగ్య సూత్రాలు పాటించండి వ్యాధులకు దూరం కండి అని ప్రముఖ న్యూరో ఫిజీషియన్ సూరిశెట్టి భరత్ కుమార్ అన్నారు. పట్టణంలో మంగళవారం హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ బ్రెయిన్ స్ట్రోక్ నివారణపై ఆసుపత్రి కన్సల్టెంట్ న్యూరో ఇంటర్వే షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ హరి కిషోర్ తో కలిసి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జీవన విధానాలను, జీవనశైలి ఆరోగ్య నియమాలను పాటించాలని, నియంత్రణలో ఉంచుకోవాలని అందుకు అనుగుణమైన ఆహారంతో పాటు వ్యాయామం చేయాలన్నారు, ధూమపానం మద్యపానం సేవించడం మానుకొని వేపుళ్లను తగ్గించుకొని ఆయిల్ ఫుడ్ జంక్ ఫుడ్ లకు దూరంగా ఉండాలన్నారు. హార్ట్, బ్రెయిన్ స్ట్రోక్లను సూచించే హెచ్చరికలను నుంచి వచ్చే ఆధునిక వైద్య సౌకర్యాలున్న ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లాలన్నారు. వీటివల్ల పక్షవాతం లాంటి సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే చికిత్స పొంది మెరుగైన ఫలితాలు సాధించవచ్చు అన్నారు. ఇటీవల నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం ఆరెగూడెం కు చెందిన పేషెంట్ చల్ల సునీత బ్రెయిన్ స్ట్రోక్ తో ఆస్పత్రికి రాగా ఆమెకు మాట పడిపోయిందని, కాలు చెయ్యి కూడా కొద్దిగా పని చేయడం మందగించాయని సరైన సమయంలో మలకపేట యశోద ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించడంతో రెండు రోజులలోనే ఆమె ఎప్పటి లాగే ఆరోగ్యంగా ఉందని తెలిపారు. అత్యున్నత వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కే. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర, ప్రజా సంబంధాల అధికారి వాసు కిరణ్ రెడ్డి తదితరులున్నారు.

## అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్ట్ మృతి...



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఆరెల్లి నరేందర్ గౌడ్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు, గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాదులోని అమీర్ పేట్ వెల్నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం ఆయన పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. నరేందర్గౌడ్ మృతితో భూపాలపల్లిలో విషాద చాయలు అలుముకున్నాయి. భూపాలపల్లికి చెందిన నరేందర్ గౌడ్ గతంలో ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణ, వి6 వెలుగు పత్రికల్లో పనిచేసి ప్రస్తుతం నినాదం పత్రికలో కొనసాగుతున్నాడు. ఈ పరిస్థితుల్లో గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యం బారిన పడ్డాడు. బ్లడ్ క్యాన్సర్గా వైద్యులు దృవీకరించడంతో సుమారు పది లక్షల వరకు అప్పు చేసి మరీ వైద్యం చేయించినా ఫలితం దక్కలేదని కుటుంబసభ్యులు కన్నీటి పర్వంతమయ్యారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం నరేందర్ అంత్యక్రియలు జరుగనున్నట్లు వారు తెలిపారు. కాగా సీనియర్ జర్నలిస్ట్ నరేందర్ మృతి పట్ల పలు జర్నలిస్టు సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు సంతాపం ప్రకటించాయి. అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టు నరేందర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని పలువురు జర్నలిస్టులు కోరుతున్నారు.

## గంజాయితో పారిపోతున్న యువకులను పట్టుకున్న ఎస్ఐ



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 23(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కార్గిల్ సెంటర్ వద్ద ముగ్గురు యువకులు నవీన్,విజయ్ మరియు ప్రవీణ్ అనే వ్యక్తులు గంజాయి పట్టుకొని పారిపోవడానికి ప్రయత్నించిన ముగ్గురు యువకులను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని మరిపెడ సెకండ్ ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.

## ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు

### కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

### మహిళా సిబ్బంది కోసం ప్రత్యేక వసతులు, విశ్రాంతిగది ఏర్పాటు



**కరీంనగర్, డిసెంబర్ 23:(నినాదం):** కరీంనగర్ నగర ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే లక్ష్యంతో ఆధునీకరించిన టూ టౌన్ పోలీస్ స్టేషన్ భవనాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మంగళవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతనంగా తీర్చిదిద్దిన విభాగాలను పరిశీలించారు.గతంలో ఈ భవన పై అంతస్తులో ఉన్న సీసీఎస్ పోలీస్ స్టేషన్ను రూరల్ ఏసీపీ కార్యాలయ ఆవరణలోకి మార్చారు. దీంతో మొత్తం భవనాన్ని టూ టౌన్ పోలీస్ స్టేషన్ అవసరాలకు అనుగుణంగా కేటాయించారు. పోలీస్ స్టేషన్లో సిబ్బంది పెరగడం, ముఖ్యంగా మహిళా పోలీసుల సంఖ్య పెరగడంతో వారి కోసం ప్రత్యేకంగా విశ్రాంతి గది మరియు ఇతర మౌలిక వసతులను కల్పించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి మెరుగైన పని వాతావరణం కల్పించడం వల్ల వారు మరింత ఉత్సాహంగా ప్రజలకు సేవలందించగలరు. ఆధునిక హంగులతో సిద్ధమైన ఈ పోలీసు స్టేషన్ ద్వారా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలవుతుందని, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మహిళా సిబ్బంది సౌకర్యార్థం ప్రత్యేక బారక్ను నిర్మించడం సంతోషకరం అని సీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డితో పాటు పలువురు ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త చట్టాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

### గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు మార్చడం సిగ్గుచేటు

### వికసిత్ భారత్ జి రామ్ జి బిల్లును రద్దు చేయాలి

### ఎ ఐ ఎఫ్ బి రాష్ట్ర కన్వీనర్ అంబటిజోగిరెడ్డి




**కరీంనగర్, డిసెంబర్ 23(నినాదం):** వామపక్ష పార్టీలఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దుచేసి పేదల పుట్టగొట్టే చట్టాన్ని నిరసిస్తూ మంగళవారం గాంధీ రోడ్డు లోని స్థానిక గాంధీ విగ్రహం వద్ద తట్టలు,పారలు చేతబుని నిరసన ధర్నా చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి,ఎ ఐ ఎఫ్ బి రాష్ట్ర కన్వీనర్ అంబటిజోగిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లానాయకులు జిందం ప్రసాద్లు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు ఉప్పు సత్యాగ్రహ నేత, కుల మతాలకతీతంగా తన ఊపిరిపోయేంత వరకు ప్రజల కోసమే పనిచేసిన మహానుభావుడు అడుగుజాడల్లో నడవవలసిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆయన ఆనవాల్లు లేకుండా చేస్తున్నాయనివారు ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి, నిధులు ఎగ్గొడ్డానికే కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నింది. అందులో భాగంగానే ఆ మహాత్ముని పేరు తొలగించి వికజిత్ భారత్ జి రామ్ జి కేంద్ర ప్రభుత్వం చట్టం చేసిందని, ఆ మహాత్మా గాంధీ ఏం తప్పు చేశాడని పేరు మారుస్తు న్నారనివారు అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలంతా చేయడానికి పని లేక, తినడానికి తిండి లేక సొంత ఊర్లు ఖాళీ చేసి వలసలు వెళ్లే పరిస్థితి దాపురించిందని, అటువంటి పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంత కూలీలకు ఉపాధి దొరుకుతుంది అని సంతృప్తిపడేలోపే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే కూలీలకు పనులు లేకుండా పస్తులు ఉండే పరిస్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తుందని, ఉపాధి హామీ పనికి వెళ్లే కూలీలకు పనిముట్ల రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని కొత్త చట్టంలో పేర్కొనడం సిగ్గుచేటు అన్నారు. పాత చట్టంలో పనులు నిర్ణయించే అధికారం గ్రామ సభలకు ఉండేదని కొత్త చట్టంలో నేషనల్ రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్షన్ స్టాక్ పేరుతో కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుందని తద్వారా గ్రామ ప్రజలకు ఉపయోగపడే పనులు కాకుండా కేంద్రం ఇష్టానుసారం పనులు కేటాయించే అవకాశం ఉందన్నారు. గత చట్టంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తే కొత్త చట్టంలో కేవలం 60 శాతం మాత్రమే నిధులు ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వంపై అదనంగా 30% నిధుల భారం కానుంది అన్నారు. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపిస్తుంద న్నారు.ఓడదాటకముందు ఓడ మల్లన్న ఓడ దాటిన తర్వాత బోడి మల్లన్న చందంగా ప్రభుత్వం తయారయిందని కొత్త ఉపాధి పరిస్థితి దేవుడేరుగని, కూలీలు ఉపాధి ఎగ్గొట్టేందుకే పేరు మార్పు అని, నిధులు నిలుపుదల చేయుటకు ఈ కుట్ర అని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీలను బతకనివ్వండి అని, అర్థాకలి కి గురి చేయొద్దని వారు పేర్కొన్నారు.ఉపాధి హామీ చట్టం తేవడం కోసం 2004 సంవత్సరంలో అప్పటి యూపీఏ ప్రభుత్వంపై వామపక్ష పార్టీల ఎంపీలు ఒత్తిడి తీసుకువచ్చి మన్మోహన్ ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకురావడం జరిగిందని బిజెపి ప్రభుత్వం పేరు మార్చిన జిరాంజీ ఆనాడు పార్లమెంటులో ఈ చట్టాన్ని వ్యతిరేకించాడని వారు తెలిపారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ%శీ% తక్షణమే స్పందించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వమే నిధులు మంజూరు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నేతలు గుడి కందుల సత్యం,గిట్ల ముకుంద రెడ్డి, పిట్టల సమ్మయ్య, పైడిపల్లి రాజు,కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, సత్యరావు, రాజశేఖర్,మల్లేశం రాజేశం,అజయ్ గజ్జల శ్రీకాంత్, జి తిరుపతి నాయక్, గామినేని సత్యం,బాకం అంజయ్య, చెంచల మురళి, పుల్లెల మల్లయ్య రాయి కంటి శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, వినయ్, శ్రీనివాస్,రాకేష్, సాయికుమార్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులపై మమకారం



- సొంత డబ్బులతో సహకారం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- గర్రెపల్లి గురుకుల విద్యాలయాలకు గీజర్లను అందజేసిన ఎమ్మెల్యే
- సుల్తానాబాద్ ప్రభుత్వ కాలేజీలో సొంత డబ్బులతో మధ్యాహ్న భోజనం



**సుల్తానాబాద్, డిసెంబర్ 23(నినాదం):** పేద విద్యార్థులపై మమకారంతో సుల్తానాబాద్ ప్ర భుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యా హ్న భోజనం, గర్రెపల్లి గురుకుల విద్యాలయాలకు గ్రీజర్లను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ ర మణారావు అంద జేసి మనసున్న మారాజు అని నిరూపించుకున్నాడు.మంగళవారంసుల్తానాబాద్ మండలం గర్రెపల్లి లోని సాంఘిక సంక్షేమ శాఖ గు రుకుల విద్యాలయం లో17 గ్రీజర్లను, భూపతిపూర్ లోని జ్యోతిబాపూలే గురుకులవిద్యాలయంలో 23 గ్రీజర్లను తన సొంత ఖర్చులతో కొనుగోలు చే సి ఆయా విద్యాలయాలకు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.ఈ రెండు విద్యాలయాల్లో క రెంటు, ప్లంబర్ పనులకు సైతం నిధులను సొంత ఖర్చులు వెచ్చించి సమకూర్చారు. గ్రీజర్లు, ఇతర పనులకు మొత్తం రూ.8 లక్షల మేరకు ఎమ్మెల్యే వెచ్చించారు. చలికాలంలో విద్యార్థులు చన్నీల స్థానాలు చేయడం ఉండకూడదనే ఉద్దేశంతో గ్రీ జర్లను పంపిణీ చేసినట్టు ఈ సందర్భంగా ఎమ్మె ల్యే తెలిపారు.భూపతిపూర్ గురుకులలోఫ్యాన్లు, అవసరమైన వంట సామాగ్రి కొనుగోలుకు అప్ప టికప్పుడే ఆయన సొంత ఖర్చులను కేటాయిస్తు న్నట్టు ప్రకటించారు.2 రోజుల్లో వీటిని సమకూ ర్చానున్నట్టు తెలిపారు. విద్యాలయాల్లో సమస్య ల పరిష్కారానికి, వసతులు ఏర్పాటుకు ఏ సమ యంలోనైనా తనను సంప్రదిస్తే తగిన చర్యలు తీ సుకుంటానని హామీ ఇచ్చారు. అయితే విద్యార్థు ల భవిష్యత్తును మాత్రం ఉపాధ్యాయులు మంచి గా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. రాష్ట్ర స్థాయి లో ర్యాంకులు సాధించేలా కృషి చేయాలని కోరా రు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామీణ ప్రాంత వి ద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలను ఏ ర్పాటు చేస్తున్నారని చెప్పారు. దాదాపు 200 కోట్ల రూపాయలతో ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మా ణం జరుగుతోందని తెలిపారు. దీనివల్ల విద్యా రంగం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ఉన్న నిబద్ధత తె లియజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మా ర్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, గర్రెపల్లి, భూపతిపూర్, నరసయ్య పల్లె సర్పంచులు వీర గోని రమేష్ గౌడ్, పోచంపల్లి చిన్నయ్య, జూపల్లి తిరుమలరావు తోపాటు పడాల అజయ్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్, కల్లపల్లి జానీ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సర్పంచులపై... ప్రజల కోటి ఆశలు

- 22 నెలల తర్వాత కొలువుదీరిన పాలకవర్గాలు
- నిలిచిపోయిన కేంద్ర నిధులపై దృష్టి సారించాలి
- సర్పంచులకు స్వాగతం పలుకుతున్న సమస్యలు

**సుల్తానాబాద్, డిసెంబర్ 23(నినాదం):** కొత్త సర్పంచ్లపై ఆయా గ్రామాల ప్రజలకు కోటి ఆ శలు పెట్టుకున్నారు.గాడి తప్పినగ్రామ పంచాయ తీల పాలనను సుపరిపాలన దిశగా నడిపించాల నే ఆశ ప్రజల్లో నెలకొంది.2024 ఫిబ్రవరి 2 తో గత పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. తెలంగాణ ప్రభుత్వం గత 22 నెలలుగా పంచాయతీ ఎన్నిక లను నిర్వహించలేదు. నాటినుండి ఇటీవల గ్రామ పంచాయతీల పాలకవర్గం కొలువుదీరేవరకు ప్ర త్యేక అధికారుల పాలనలో కొనసాగాయి. దాని మూలంగా గ్రామ పంచాయతీల పరిధిలో అభివృ ద్ధి అడుగంటి పోయిందని స్థానిక సమస్యలను ప్ర త్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప ట్టించుకున్న పాపాన పోలేదన్న అపవాదు నెల కొం ది. ఇటు తెలంగాణ ప్రభుత్వం అటు కేంద్ర ప్రభు త్వం పంచాయ తీలకు పైసా ఇవ్వకపోవడంతో అ భివృద్ధి ఎక్కడ వేసినగొంగడిఅక్కడే అన్న చందం గా మారిపోయి అభివృద్ధికి ఆమడ దూరంలో నిలి చాయని ప్రజలు అనుకుంటు న్నారు. ఇటీవల తె లంగాణ ప్రభుత్వం హైకోర్టు ఇచ్చిన హెచ్చరిక నేప థ్యంలో నవంబర్ నెలలో మూడు విడుదలగా ఎ న్నికల నిర్వహించింది. ఈ క్రమంలో సుల్తానాబా ద్ మండలం లోని 27 గ్రామాలలో నూతన సర్పం చుల ప్రమాణస్వీకారంతో కొత్తపాలకవర్గాలు కొలు వుదీరాయి.దీంతో పంచాయతీలలో అపరిష్కృతం గా ఉన్నసమస్యలను పరిష్కరించేవిధంగా సర్పం చులు చొరవ తీసు కోవాలని ప్రజలు కోరుతున్నా రు. గ్రామాలలో పేరుకుపోయిన పారిశుద్ధ సమస్య తో పాటు ప్రధానమైన మంచినీటి సమస్య, అంత ర్గత రోడ్లు, మురుగునీటి కాలువలపై పాలకవర్గం ఒక కన్నేసి పనులను చకచకా నడిపించాలని కో రుతున్నారు



**పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

మండలంలోని వివిధ గ్రామాలలో పారిశుద్ధ సమ స్య లేకుండా కొత్త పాలకవర్గం ప్రత్యేక శ్రద్ధ పెట్టా లని ప్రజలు కోరుతున్నారు. గ్రామాలలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పారిశుద్ధ సమస్య లేకుం డా ఉండాలంటున్నారు. ప్రధాన కూడళ్లతోపాటు చివరి ఇంటి వరకు స్వచ్ఛత వైపు ఆలోచించాలని అందుకు తగ్గట్టుగా సర్పంచులు పాలకవర్గ సభ్యు లు నడుం బిగించాలని గ్రామస్తులు కోరుతున్నా రు. అదేవిధంగా మిషన్ భగీరథ పథకం ద్వారా పంపిన అవుతున్న తాగునీటి సమస్యను పరిశు భ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని డి మాండ్ చేస్తు న్నారు. ఎక్కడా లీకేజీలు లేకుండా పంపిన అవుతున్న నీరు అపరిశుభ్రతకు తాగు లేకుండా ఉండే విధంగా కొత్త పాలకవర్గం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు , రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చే నిధులు స్థా నిక శాసనసభ్యుడు ఇచ్చే నిధులతో గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజల మన్ననల ను పొందే విధంగా నూతన పాలకవర్గం చర్యలు తీసుకోవాలని మండలంలోని వివిధ గ్రామాల ప్ర జలు కోరుతున్నారు.

## పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ ను సందర్శించిన నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ ప్రత్యేక అధికారి శిల్పారావు



**నిర్మల్ ప్రతినిధి,(పెంబి) డిసెంబర్ 23.(నినాదం):** నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ ప్రత్యేక అధికారి శిల్పా రావు, మంగళవారం పెంబి బ్లాకులోని పలు గ్రామాలను సందర్శించారు. పెంబి మండల కేంద్రంతో పాటు, నాగపూర్, మందపల్లి, కోసగుట్ట, శెట్పల్లి, జంగుగూడ గ్రామాలను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి, విద్యార్థులతో మాట్లాడుతూ, వారి విద్యా బోధన, వారికి కల్పిస్తున్న భోజనం, మౌలిక సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చక్కగా చదువుకొని జీవితంలో మంచి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయిల్ పామ్ వ్యవసాయ క్షేత్రం, ఫార్మర్ ప్రోడక్ట్ ఆర్గనైజేషన్ లు పరిశీలించారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం అమలుతో పెంబి బ్లాకు అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించిందని తెలిపారు. పెంబి బ్లాకు అభివృద్ధిలో అధికారుల కృషి, ప్రజల భాగస్వామ్యం గొప్పదని కొనియాడారు. భవిష్యత్తులో పెంబి బ్లాకును మరింత అభివృద్ధి పరచాలని సూచించారు. మహిళా స్వయం సంఘాలతో ముఖాముఖీ చర్చించి, మహిళా సంఘాల ద్వారా పొందిన లబ్ధి, తదితర అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు. పలువురు, ప్రత్యేక అధికారిని శాలువాలతో సన్మానించి, పూల మొక్కలను అందించారు. ఈ పెంబి బ్లాకు సందర్శనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎస్టి సంక్షేమ అధికారి అంబాజీ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు ప్రత్యేక అధికారి వెంట ఉన్నారు.

### 69వ, ఎస్. జి.ఎఫ్.భీమ్ గల్ మండల స్థాయి

## క్రీడోత్సవాలు ముగింపు

### ఛాంపియన్ షిప్గా కృషి హై స్కూల్

### ముఖ్యఅతిథిగా సహకార యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి



**ఆర్మూర్, డిసెంబర్ 23 (నినాదం) :** బాల్కొండ నియోజకవర్గం లో 69వ, ఎస్. జి.ఎఫ్.భీమ్ గల్ అర్బన్ స్థాయి క్రీడోత్సవాలు ఈనెల 20 ,21, 22 తేదీలలో జరిగినటువంటి భీంగల్ అర్బన్ క్రీడోత్సవ పోటీల్లో కృషి హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ముగింపు కార్యక్రమానికి సహకార యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ: రానున్న రోజుల్లో విద్యార్థులు ఇలాంటి విజయాలతో మోగించాలని విద్యార్థులను ఆశీర్వదించారు. కృషి హై స్కూల్, ప్రభుత్వ పాఠశాల లనుకొనియాడరూ. క్రీడల ద్వారా ఒక పోటీత్వం స్నేహం పెరుగుతుందని తెలిపారు. క్రీడలలో చురుగ్గా ఉన్నటువంటి వ్యక్తులు మిగతా అన్ని రంగాలలో చురుగ్గా ఉండటానికి ఎదగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డిముఖ్యమంత్రిఅయిన తర్వాత ముఖ్యంగా క్రీడల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. అదేవిధంగా ఇటీవల ప్రపంచ క్రీడాకారుడు మెస్సిని రాష్ట్రానికి రప్పించడం కూడా జరిగిందని, క్రీడలను ప్రోత్సహిస్తున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు. ముఖ్యమంత్రి స్వతగా క్రీడాకారుడు కావటం పట్ల ఆయన క్రీడలను ప్రోత్సహించే విధంగా ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. గతంలో నేను కూడా ఖో ఖో క్రీడాకారుడుగా ఉండటం వల్ల, నేడు రాజకీయాల్లో రాణించడం జరుగుతుందని, గెలిచిన వాళ్ళు ఆనందం పడుతూ ఓడిన వాళ్లను ప్రోత్సహించాలి. ఓడిన వాళ్ళు నిరాశ పడకూడదు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఎదగాలని కోరారు. విజయం సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ స్వామి, కో కన్వీనర్ రవీందర్ రెడ్డి , ఆర్గనైజింగ్ సెక్రటరీ రమణ, కాంగ్రెస్ నాయకులు కన్నె సురేందర్, బోధిరే స్వామి, నరసయ్య, అనంతరావు, నాగేంద్ర, గోవర్ధన్, జనార్ధన్, అశోక్, నీలం రవి, కల్పన, గంగామణి, రాజేష్, బోర్రన్న, అజిత్ రెడ్డి, లింబాద్రి, రఘు, వినోద్, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

# జంగుబాయి ఉత్సవాలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 23 (నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలో ఈనెల 22 నుంచి జనవరి 17 వరకు జరుగనున్న జంగుబాయి ఉత్సవాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం కెరమెరి మండలం హట్టి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్, జిల్లా అదనపు ఎస్పి చిత్తరంజన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, జంగుబాయి దేవస్థానం కమిటీ సభ్యులు, సర్పంచ్ ఆత్రం లక్ష్మణ్ లతో కలిసి అధికారులతో ఉత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం జంగుబాయి ఉత్సవం సాంప్రదాయబద్ధంగా నిర్వహించాలని, ఈ నెల 22 నుండి జనవరి 17 వరకు జరగనున్న ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పారిశుధ్యం, హైపో క్లోరైడ్ ద్రావణం పిచికారీ చేయడం నిరంతరం జరగాలన్నారు. 24 గంటలు వైద్య శిబిరాల ఏర్పాటుతో పాటు అంబులెన్స్ లను అందుబాటులో ఉంచి నిరంతర వైద్య సేవలు అందించాలన్నారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మట్ మాట్లాడుతూ నీటి సరఫరా, మరుగుదొడ్లు అవసరమైన మేరకు ఏర్పాటు చేయాలని, వాహనాల పార్కింగ్, రోడ్లకు ఇరువైపుల మొక్కలను తొలగించే విదంగా చూడాలన్నారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, నిరంతరం విద్యుత్ సరఫరా, అవసరమైన పూజ సామాగ్రి, విద్యుద్దీకరణ వంటి పనులను అధికారులు సమన్వయంతో చేపట్టాలన్నారు. నెల రోజుల పాటు జరిగే ఉత్సవాలలో భక్తులు బస చేయడానికి 2 షెడ్లు ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరగా త్వరలోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ కోటపరందోలిలో ఉన్న జంగుబాయి దేవస్థానం సందర్శించి అక్కడి ఏర్పాట్లను సందర్శించి, భక్తులను, కమిటీ సభ్యులను, నాయకులను ఏర్పాట్ల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఎవరికి ఆటంకం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కోటపల్లి పోలీసుల స్పెషల్ డ్రైవ్



**చెన్నూర్ డిసెంబర్ 23(నినాదం) :** కోటపల్లి మండలం లోని పారుపల్లి చెక్ పోస్ట్ వద్ద మంచిర్యాల డీసీపీ జైపూర్ ఏసీపీ ఆదేశాల మేరకు చెన్నూర్ రూరల్ సీఐ మరియు కోటపల్లి పోలీస్ సిబ్బంది మరియు స్పెషల్ పోలీస్ సిబ్బందితో కలసి వాహనాల తనీఖి స్పెషల్ డ్రైవ్ సాయంత్రం 6 గంటల నుండి 8 వరకు కొనసాగినది. రోడ్డు ప్రమాదాలను నివారించుటకు గాను ఈ వాహనాల తనిఖీ విస్తృతంగా చేపట్టడం జరిగినది. ఈ వాహనాల తనిఖీ స్పెషల్ డ్రైవ్ ప్రతిరోజు ఉదయం మధ్యాహ్నం, సాయంత్రం కోటపల్లి మరియు నీల్వాయి మండలంలో డిసెంబర్ 31 వరకు కొంసాగుతుంది. మద్యం తాగి వాహనాలు నడిపే వారి పట్ల, రాంగ్ రూట్లో వాహనాలు నడిపేవారి మరియు ట్రిపుల్ రైడింగ్ చేసే వారి పట్ల కేసులు నమోదు చేయడమే గాక వారి వాహనాలను సీజ్ చేయటం జరుగుతుంది. అదేవిధంగా రోడ్డు పై వాహనాలను పార్కింగ్ చేసిన వాహనాలను కూడా సీజ్ చేయటం జరుగుతుంది. రోడ్డు ప్రమాదాలు కేవలం మద్యం తాగి వాహనాలను నడిపే వారు, ట్రిపుల్ రైడింగ్ చేసేవారు, రాంగ్ రూట్లో వాహనాలు నడిపేవారు మరియు వాహనాలను అతివేగంగా నడిపేవారి వల్లనే ఎక్కువగా జరుగుతున్నాయి కావున వాహనాలు అజాగ్రతగా నడిపేవారి విషయంలో ఉపేక్షించేది లేదు వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవడమే గాక వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది. కావున వాహనదారులు తగు జాగ్రత్తలు పాటించాలని, అజాగ్రత్తగా వాహనాలు నడిపి విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటే వారి కుటుంబ సభ్యులకు తీరని దుఖన్ని మిగిల్చినవారు అవుతారు. కావున వాహనదారులు తగు జాగ్రత్తలు పాటించి సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని కోటపల్లి పోలీసుల విజ్ఞప్తి

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా! బిజెపి పార్టీలో చేరిక



**నిర్మల్ ప్రతినిధి(సారంగాపూర్) డిసెంబర్ 23.(నినాదం):** సారంగాపూర్ మండలం హనుమాన్ తండా గ్రామ సర్పంచ్ పవర్ పుష్పలత జ్ఞానేశ్వర్, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ పవర్ రాజేష్ ఉప సర్పంచ్ ప్రహ్లాద్ తో పాటు పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్, కంకేట సర్పంచ్ సోహెబ్, చెన్న రాజేశ్వర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ అభిలాష అభినవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిఎఫ్ఓ



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్23. (నినాదం):** మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో...జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన జిల్లా అటవీ శాఖ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు వచ్చిన డిఎఫ్ఓ కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రమశిక్షణతో తన ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం ఇరువురు సమావేశమై, జిల్లా అటవీ శాఖకు సంబంధించిన పలు అంశాలను చర్చించారు.

# ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జర్నలిస్టుల రిలే నిరాహార దీక్ష

**నిర్మల్ ప్రతినిధి,డిసెంబరు23 : (నినాదం):** నిర్మల్ జిల్లా లో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ముందు గురువారం రోజు నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాసం శ్రీధర్ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, అధికారులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నో దశాబ్ద కాలాల నుండి పాత్రికేయ రంగంలో పని చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు గాని, ఇళ్ల స్థలాలు గాని ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ జర్నలిస్టుల సమస్యలు అలాగే ఉండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులకు, పాలకులకు ఎన్నోసార్లు వినతి పత్రాలు అందజేసినప్పటికీ సమస్యలు పరిష్కరించడం లేదని మండిపడ్డారు. అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు ఈ రిలే నిరాహార దీక్షలు విరమించేది లేదని తేల్చి చెప్పారు. జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలకు ఎస్ టి యు ఉపాధ్యాయ నాయకులు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా నాయకులు, బజరంగ్దళ్ నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు.



## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు

# అత్యుత్తమ బోధన అందించాలి

**జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్23. (నినాదం):** ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు అత్యుత్తమ విద్యా బోధన అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాఠశాల విద్యపై అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు అందిస్తున్న విద్య, కల్పిస్తున్న సౌకర్యాలపై అన్ని వివరాలను మండలాల వారీగా ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుల కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు మంచి విద్యతో పాటు, నాణ్యమైన భోజనం, మౌలిక సదుపాయాలను కల్పించాలని పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయని, ప్రతిరోజు విద్యార్థులు, ఉపాధ్యాయుల వంద శాతం హాజరు ఉండాలని అన్నారు. తరచూ బడికి రాని పిల్లల ఇండ్లకు వెళ్లి, వారి పోషకులతో మాట్లాడి తరగతులకు హాజరయ్యేలా చూడాలని చెప్పారు. ఎప్పటికప్పుడు పోషకులతో సమావేశం నిర్వహిస్తూ, వారి పిల్లల ప్రతిభకు సంబంధించి వివరాలను వారితో పంచుకొని, చదువులో వెనకబడిన పిల్లలు మెరుగయ్యేలా చూడాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు పకడ్బందీగా నిర్వహిస్తూ, ఉత్తమ ఫలితాలు సాధించేలా సన్నద్ధం చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు అన్ని పరీక్షలను నిర్వహిస్తూ వారి పరీక్షల సన్నద్ధతను సమీక్షిస్తూ, చదువులో వెనకబడిన పిల్లల కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని వివరించారు. విద్యార్థుల ఫలితాలు, హాజరు శాతం తమకు అందజేస్తూ ఉండాలని చెప్పారు. అన్ని పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర?త సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల్లో పరీక్షలపై భయం, ఒత్తిడి దూరం చేస్తూ వారిని ప్రశాంతంగా పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఈఓ భోజన్న, విద్యా శాఖ అధికారులు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 100 వీకెండ్ వండర్ ఆఫ్ తెలంగాణ పేరుతో వినూత్న పోటీలు



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 23. (నినాదం):** నిర్మల్ జిల్లా యువజన, క్రీడల మరియు టూరిజం శాఖ ఆధ్వర్యంలో, జిల్లా టూరిజం అధికారి బి. శ్రీకాంత్ రెడ్డి సమన్వయంతో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, ఇతర జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా "100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ" కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న అదుతేమైన కానీ ప్రజలకు పెద్దగా తెలియని పర్యాటక ప్రాంతాలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. రాష్ట్ర ప్రజలకు అంకితంగా నిర్వహిస్తున్న ఈ వినూత్న కార్యక్రమంలో పాల్గొనాలని యువతను ఆయన ఆహ్వానించారు. జిల్లాలోని ఆసక్తి గల యువతి యువకులు, ఆడియో-వీడియో ఫోటోగ్రాఫర్లు, కవులు, రచయితలు నిర్మల్ జిల్లాలో ఉన్న కానీ పెద్దగా గుర్తింపు పొందని పర్యాటక ప్రాంతాలపై ఫోటోలు, వీడియోలు, వివరాలను సిద్ధం చేసి 100 పదాలకు మించకుండా గూగుల్ ఫామ్ లేదా సోషల్ మీడియా ద్వారా రాష్ట్ర టూరిజం శాఖ అకౌంట్‌ను ట్యాగ్ చేస్తూ పంపవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చన్నారు. ప్రజలకు పెద్దగా తెలియని జలపాతాలు, పురాతన దేవాలయాలు, ట్రెక్కింగ్ పాయింట్లు వంటి 100 కొత్త పర్యాటక గమ్యస్థానాలను గుర్తించి, వాటి వివరాలతో ఒక కాఫీ టేబుల్ బుక్ రూపొందించడమే ఈ పోటీ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ పోటీకి కింది 10 విభాగాలలో ఎంట్రీలు పంపవచ్చని తెలిపారు:

1. ప్రకృతి 2. వన్యప్రాణులు 3. కళ సంస్కృతి 4. హెరిటేజ్ 5. జల వనరులు 6. వంటకాలు 7. ఫామ్ స్టేస్ 8. రిసార్ట్స్
9. ఆధ్యాత్మిక 10. అడ్వెంచర్

ఎంట్రీలో భాగంగా ఎంచుకున్న ప్రదేశానికి సంబంధించిన మూడు ఉత్తమ ఫోటోలు, 60 సెకన్ల నిడివి గల వీడియో, ఆ ప్రాంతానికి సంబంధించిన రవాణా, బస, బడ్జెట్ వివరాలు తప్పనిసరిగా జతచేయాల్సి ఉంటుందని తెలిపారు.

ఉత్తమ ఎంట్రీలకు
మొదటి బహుమతి: రూ.50,000/-
రెండవ బహుమతి: రూ.30,000/-
మూడవ బహుమతి: రూ.20,000/-
కన్సోలేషన్ బహుమతులు: హరిత హోటల్‌లో ఉచిత బస అందజేస్తామని రాష్ట్ర టూరిజం సంచాలకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు జనవరి 5, 2026లోపు తమ ఎంట్రీలను పంపవలసి ఉంటుందని, ఈ సంవత్సరం సంక్రాంతి సందర్భంగా విజేతలను ప్రకటిస్తామని తెలిపారు.

# పత్రీజీ కృషి ఫలితమే ప్రపంచానికి ఆనందం



**మహేశ్వరం డిసెంబర్ 23 (నినాదం) :** పరిణిత పత్రిమానవత్వం ఆధ్యాత్మిక సత్యాన్ని చెప్పినందుకు గాంధీజీ మహాత్ముడయ్యాడు కుకర్మ చేసేవారు కౌరవులుగా సూ కర్మ చేసేవాళ్ళు పాండవులుగా ధ్యానం చేసేవారు శ్రీకృష?డుగా ఉండాలి. ఐహింస పరమోధర్మః జీవహింస చేయకుండా చేసేవాడే ధ్యాని.... భయాన్ని చేదించే వాడే పిరమిడ్ మాస్టర్.... చివరి శ్వాస వరకు పత్రీజీ గారు బోధించారు. మాజీ సిబిఐ డైరెక్టర్ కార్తికేయన్ పత్రీజీ 40 సంవత్సరాల కృషి ఫలితమే ఇంత మంది పిరమిడ్ మాస్టర్లను మారారు. పిరమిడ్ మాస్టర్ ఒక దగ్గర కూడి ధ్యాన మహా యాగాన్ని ఒక పండగల ఆనందంగా నిర్వహిస్తున్నారు. పత్రీజీ తన జీవితాన్ని ఆధ్యాత్మికతకు కొరకు తన జీవితాన్ని త్యాగం చేశారు ఎంతో దూరం కాలినడక నడిచి ధ్యానాన్ని బోధించారు. పత్రీజీలాంటి గురువును కలజాజ్యడం నా అదృష్టం రాబోయే కాలంలో కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్ ప్రపంచంలోనే టూరిజం ప్రాంతంల మారిపోతుంది. ఆయన అన్నారు వరల్డ్ మెడిటేషన్ డే ఒకరోజు ఉండాలని పత్రీజీ అనుకునేవారు.



## టిఎస్ యుటిఎఫ్ మండలాధ్యక్షుడుగా గోపాల్

**నూతన కమిటీ ఏకగ్రీవం ఎన్నిక**



**కొడంగల్, డిసెంబర్,23(నినాదం) :** టిఎస్ యూటిఎఫ్ బొంరాస్ పేట్ మండల నూతన కమిటీ అధ్యక్షుడు గా గౌరారం గోపాల్ ఎన్నికయ్యారు. మంగళవారం మండలం లో ఏర్పాటు చేసిన యూటిఎఫ్ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడు గా గౌరారం గోపాల్, ఉపాధ్యక్షుడు గా అన్వర్, ప్రధాన కార్యదర్శి గా అలీముద్దీన్, కోశాధికారి గా సర్దార్ లతోపాటు కమిటీ సభ్యులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాకమిటీ సభ్యులు గా ఆనంద్ రావు, రమేష్, లక్ష్మణ్, ప్రశాంత్ లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

## కాటన్ పరిశ్రమలలో పనిచేస్తున్న

# కార్మికుల స్థితిగతులపై స్టడీ

**జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో..**



**జమ్మికుంట, డిసెంబర్ 23 (నినాదం) :** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంట పట్టణంలోని కాటన్ పరిశ్రమలలో పనిచేస్తున్న శ్రామికుల సాంఘిక ఆర్థిక స్థితిగతులపై స్టడీ ప్రాజెక్టు చేశారు. ఈ స్టడీ ప్రాజెక్టులో భాగంగా విద్యార్థులు శ్రామికుల.. విద్యస్థాయి, నివాస వసతి, ఆరోగ్య స్థితిగతులు, వృత్తిపరమైన అనారోగ్య సమస్యలు, ఆరోగ్య బీమా, నెలవారి ఆదాయం, వినియోగ వ్యయం, పొదుపు, కాటన్ పరిశ్రమలలో కల్పిస్తున్న వసతుల గురించి ఈ ప్రాజెక్టులో అధ్యయనం చేశారు. ఈ ప్రాజెక్టులో విద్యార్థులు కావేరి, రాహుల్, శశాంక్, సూర్తి, వైష?వి, ఆఫ్రిద్ మరియు ప్రాజెక్టు సూపర్వైజర్ డాక్టర్ రాజేంద్ర పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రంలో రైతు దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట ,డిసెంబర్23 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ దివస్ - రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి హాజరై మాట్లాడుతూ, రైతులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచి, ఆహార భద్రతను నిరంతరం కాపాడుతున్నారని అన్నారు. విత్తనం నాటడం నుంచి పంట కోత వరకు అనేక సవాళ్లను ఎదుర్కొంటూ, కష్టపడి పనిచేసే రైతుల సేవలను గుర్తించి గౌరవించడమే కిసాన్ దివస్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని, కిసాన్ దివస్ 2025 సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఆదాయం పెంపు, ఆధునిక సాంకేతికత వినియోగం, సుస్థిర వ్యవసాయం, నీటి వనరుల సమర్థ వినియోగం, పంట బీమా, మార్కెటింగ్ సదుపాయాల విస్తరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి అని తెలిపారు... పి. విజయ్ గోపాల్ రెడ్డి, కెవికె ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... రైతులు సాంకేతికత ను వినియోగించుకుంటూ ఖర్చు తక్కువ పద్ధతులను అవలంబిస్తూ ఆదాయాన్ని పెంచుకోవాలి అని రైతులను కోరారు. గో ఆధారిత వ్యవసాయం ప్రతి ఒక్క రైతు చేపట్టాల్సింది గా కోరారు. సీనియర్ శాస్త్ర వేత్త కెవికె హెడ్ డాక్టర్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి జీవితాంతం కృషి చేసిన భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని అలాగే వికాసిత్ భారత్ రోజ్ గార్ మరియు ఆజీవికా మిషన్ చట్టం యొక్క ప్రధాన విషయాలు వివరించారు. ఈ కార్యక్రమానికి నాచురల్ ఫార్మింగ్ అధికారులు, కెవికే శాస్త్రవేత్తలు, రైతులు, మహిళా రైతులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్

# ఎమ్మెల్యే సమక్షంలో బిజెపిలో చేరిక



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 23.(నినాదం):** నిర్మల్ రూరల్ మండలం లంగ్డాపూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ నరేందర్, ముఖ్య నాయకులు రవి, వార్డు మెంబర్ లు సత్తెమ్మ, పల్లపు లక్ష్మి, జక్కుల రాజు, విజయ లక్ష్మి నారాయణ, విజయ్, తో పాటు పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జమాల్, శ్రావణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.